వెల్దండలో గాలీవాన బీభత్సం

- వెల్దండ మండలం కుందారంతండాలో నేలకొరిగిన చెట్లు ఇండ్లపై విరిగిపడిన స్తంభాలు
- తప్పిన ప్రమాదం

కుందారంతండాలో ఈదురు గాలులకు నేలకొరిగిన స్తంభం, చెట్టు

వెల్దండ, ఏప్రిల్ 14: మండలంలో గాలి, వాన బీభత్సం సృష్టించింది. మండలంలోని బండో తండాలో వావిళ్ల పర్వతాలు వ్యవసాయ పొలం వద్ద చింత చెట్టుపై పిడుగు పడింది. వ్యవసాయ పొలంలో చింత చెట్టుకు 50 మీటర్ల దూరంలో ఉన్న వావిల్ల రైతు పర్వతాలు అస్వస్థతకు గురికావడంతో చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. కుందారంతండాలో భారీగాలీ, వాన బీభత్సంతో కరెంట్ స్తంభాలు విరిగి ఇండ్లపై పడ్డాయి. ఇండ్లపై కరెంట్ స్తంభాలు పడడంతో తండావాసులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. తాండలో 4చోట్ల సంభాలు విరిగిపడ్డాయి, దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చొక్కన్నపల్లి, బొల్లంపల్లి, చల్లపల్లి, అంకమోని కుంటలో భారీ ఈదురుగాలులతో మామిడి కాయలు నేలరాలాయి. కుందారంతం డాలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని తండావాసులు కోరారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన నేతలు

నీళ్ల దానం గొప్పది

బల్మూరు, ఏప్రిల్ 14: అన్ని దానాల్లో నీళ్ల దానం గొప్పది అని మాజీ సర్పంచ్ సహదేవు, బీఆర్ఎస్ నాయకులు శిశంకర్, కృష్ణయ్య అన్నారు. సోమవారం మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన సాకలి బాలరాజు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో పవన్, శ్రీనివాసులు, ఎర్రయ్య, కాశన్న, దేవేందర్ పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 14: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని బస్టాండ్ ఆవరణలో ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి కేంద్రాన్ని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాంచందర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కట్ట శ్రీనివాసులు, పసుపుల కృష్ణ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలు ఎండాకాలంలో వడదెబ్బ భారిన పడకుండా ప్రజల ఆరోగ్యం కోసం అంబలి కేంద్రాన్ని ఏర్పాటుచేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాటం జంబులయ్య, దేవని కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు

సింగోటం వాసికి జాతీయ ప్రతిభ పురస్కారం

కొల్లాపూర్/రూరల్, ఏప్రిల్ 14: మండలంలోని సింగోటం గ్రామానికి చెందిన డాక్టర్ యాదగిరికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ ప్రతిభ పురస్కారం వరించింది. విద్య, వైద్యం, సాహిత్యం, జ్యోతిష్యం, సామాజిక సేవా రంగాల్లో విశేషంగా కృషి చేస్తున్నందున బీఆర్ అంబేడ్కర్ జాతీయ ప్రతిభ పురస్కారం లభించినట్లు డాక్టర్ యాదగిరి తెలిపారు. సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు ఏసీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణ్ రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జాతీయ పురస్కారం రావడంపై పలువురు అభినందనలు తెలిపారు.

పురస్కారం అందుకుంటున్న యాదగిరి

ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి, ఏప్రిల్ 14: మండలంలోని తుర్కలపల్లికి చెందిన శివమ్మ కుటుంబానికి సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. శివమ్మ అనారోగ్యంతో చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉప్పల వెంకటేశ్ తన ఉప్పలచారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం అందించాలని సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్, బీఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్, నాగరాజు, బీరయ్య, వెంకటయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No. 366 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
M. Prasad and Others ...OPPONENTS
NOTICE
4. Chinna Venkatappa S/o C. Thammanna, Aged: 39 years, Occ: Language Pandit Gr-2 Emp. ID: 1759448, O/o. ZP High School, Rajapur Village, Kodair Mandal, at Nagarkurnool Dist, Cell No. 8179870737.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Maha bubnagar On **19-04-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No. 368 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
Bichya Naik and Others ...OPPONENTS
NOTICE
1. M. Bichya Naik S/o M. Gangya Naik, Aged: 58 years, Occ; Business, R/o. H. No. 4-66, Banala Village, Achampet Mandal, Nagarkurnool Dist, Cell No. 8074449147.
2. R. Bagavathu S/o R. Poshanna, Aged: 47 years, Occ: Secondary Grade Teacher Emp. ID. 941368, O/o. Govt. Ashrama Upper Primary School, Appaipally Village, Lingal Mandal, Nagarkurnool Dist, R/o. H. No.. 3-24, Billakallu, Kondanagula Village, Balmur Mandal, Nagarkurnool Dist, Cell No. 9908691949.
3. M. Rajesh S/o M. Bichya Naik, Aged: 33 years, Occ: Business, R/o. H. No. 1-40, Vivekananda, Banala Village, Achampeta Mandal, Nagar kurnool Dist, Cell No. 9492957770.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **19-04-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, **BAKKOLLA SWAPNA** W/o **BAKKOLLA KESHAVULU**, R/o H.No: 41-241/3, Teachers Colony, Wanaparthy Town and Dist., Telangana, hereby State that my name was recorded in my Husband's Passport No.M7278240 as **BAKKOLLA SWAPNA.** My actual and correct name is **CHEERLA SWAPNA** W/o **BAKKOLLA KESHAVULU.**
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్‌కర్నూల్‌లో అంబేద్కర్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్

విగ్రహావిష్కరణ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

మహనీయుడు అంబేద్కర్

- మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు, కలెక్టర్, అధికారులు

నాగర్‌కర్నూల్/ కొల్లాపూర్/పెద్దకొత్తపల్లి/ కల్వకుర్తి /రూరల్/చారకొండ/ తిమ్మాజిపేట/వెల్దండ/ఊర్కొండ / తాడూరు /బిజినేపల్లి/బల్మూరు/అచ్చంపేట /అమ్రాబాద్/ లింగాల/ ఏప్రిల్ 14: అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి అని మంత్రి జూపల్లి కృష్ణారావు కొనియాడారు .. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొల్లాపూర్ పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ అంబేద్కర్ జయంతిలో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంబేద్కర్ సూచించిన మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నివాళి అని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను అనుసరించి అందరికీ మెరుగైన భవిష్యత్ చేకూరే విధంగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేద్దామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, నాయకులు శ్రీనివాసులు, వంకేశ్వరం నిరంజన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు, అంతటి కాశన్న, మహబూబ్ ఉర్‌రెహమాన్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ సేవాసదన్‌లో రిటైర్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అలాగే జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ అధ్యక్షుడు అంతటి కాశన్న బృందం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతికి ఘన నివాళులర్పించారు. బిజినేపల్లిలోని రహదారి కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని మంగనూర్‌లో విజ్ఞాన వేదిక అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉచిత విద్యా బోధన తరగతి గదిని ప్రారంభించి పరిశీలించారు.

అణగారిన వర్గాల శ్రమజీవి డాక్టర్ అంబేద్కర్

అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే అంబేద్కర్ జాతరకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు.. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రవణ్‌కుమార్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే కొండూరులో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలో సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఈశ్వర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హన్మంతు, తిమ్మస్వామి, శ్రీనివాసులు, గోపాల్, నరేశ్, రాజు, రజిత పాల్గొన్నారు. పెద్దకొత్తపల్లిలో అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు వివిధ రంగాల్లో రాణిస్తున్నట్లు బీసీ సంఘం నాయకుడు శ్రీనివాసులు అన్నారు. జయంతి సందర్భంగా మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాశన్న, నాయకులు వెంకటస్వామి, రవికుమార్, కృష్ణయ్య, వెంకటయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. కల్వకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ అంబేద్కర్ జయంతి గ్రామ ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పూలమాలవేసి నివాళులర్పించారు. క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీశైలం, సూర్యప్రకాశ్‌రావు, విజయ్‌గౌడ్, ఎంపీపీ గోవర్ధన్, మాధవరెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జీడిపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చారకొండలోని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శంషొద్దీన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఇసాక్ కొయ్సన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తిమ్మాజిపేట మండలం తోపాటు పలు గ్రామాలు, కార్యాలయాల్లో ఆయన జయంతి నిర్వహించారు. మండలంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మహనీయుడని, అందరూ ఆయన సూచించిన మార్గంలో నడవాలన్నారు. బీఆర్ఎస్, సంఘాల ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం కేక్‌కటింగ్ చేశారు. వెల్దండ మండలంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్‌నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కొల్లాపూర్‌లో అంబేద్కర్ చిత్రపటంతో భారీ ర్యాలీ తీశారు. చొక్కన్నపల్లిలో అంబేద్కర్, పూలేవిగ్రహాలను ఆవిష్కరించారు. ఊర్కొండలోని అంబేద్కర్ జయంతి సందర్భంగా వీధుల గుండా జైభీమ్, జైజై భీమ్ అంటూ నినాదాలు చేసుకుంటూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తాడూరు ఎంపీడీవో కార్యాలయంతో పాటు ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వంగూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బ్రహ్మచారి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి రాములు పూలమాల వేసి నివాళులర్పించారు. వివిధ పార్టీల నేతలు భరత్, గణేశ్ రావు, ఆనంద్‌రెడ్డి, యాదగిరిరావు పాల్గొన్నారు. బల్మూరు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణాలలో ప్రజలకు అన్నదానం చేశారు. అమ్రాబాద్‌లోని ఆయా గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వివిధ సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు అంబేద్కర్, దండోరా యూత్ సంఘాల నాయకులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

బీఆర్ అడుగు జాడల్లో నడుద్దాం : జైపాల్

బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దామని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని కల్వకుర్తి మండలం గుండూర్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు.. అంబేద్కర్ ఆశయాలను అనుసరించి అందరికీ మెరుగైన భవిష్యత్ చేకూరే విధంగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేద్దామన్నారు. విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రాములు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

బీఆర్ మార్గాన్ని ఆచరించాలి : బీరం

విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 14: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, సాంబశివుడు, కట్ట శ్రీనివాసులు, సురేందర్ రావు, కాటం జంబులయ్య, కృష్ణ, రామకృష్ణ, వెంకటస్వామి, దేవని కుమార్ మాదిగ, అర్జున్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొల్లాపూర్, ఏప్రిల్ 14: పెంట్లవెల్లి మండల జర్నలిస్టు రమణ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. కొన్నిరోజులుగా జర్నలిస్టు రమణ తండ్రి కటిక నారాయణ అనారోగ్యంతో మండలంలోని రామాపురంలో రమణ ఇంటి వద్దే చికిత్స పొందుతున్నారు. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం సోమవారం రామాపురం గ్రామానికి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

కల్వకుర్తిలో విగ్రహానికి పూలమాలవేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్

వెల్దండలో విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

అచ్చంపేట : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

అమ్రాబాద్ : మన్ననూర్‌లో అంబేద్కర్ జయంతిని నిర్వహిస్తున్న నాయకులు

కొల్లాపూర్‌లో..

పెద్దకొత్తపల్లిలో..

'అపూర్వ' సమ్మేళనం

వంగూరు, ఏప్రిల్ 14: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-05 బ్యాచ్ పదోతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం ప్రభుత్వ పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 20ఏళ్ల తర్వాత అందరూ కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, రమేశ్, శ్రీశైలం, మల్లేశ్‌తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి..

వెల్దండ, ఏప్రిల్ 14: మండలంలో ఉన్న బుడగ జంగం కులస్తులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బుడగ జంగం సంఘం మండల అధ్యక్షుడు రాములు అన్నారు. ఆదివారం మండలంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బుడగ జంగం ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, వెంకటయ్య, జమ్మయ్య, బంగారి, శేఖర్, మహేశ్ తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

వెల్దండ, ఏప్రిల్ 14: మండలంలోని కంటోనపల్లిలో కేశమోని నాగేశ్ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ప్రభుత్వం రూ. 60 వేలు మంజూరు చేసింది. ఈ సందర్భంగా సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును ఆదివారం మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణ బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

తాడూరు, ఏప్రిల్ 14: మండలంలోని గుట్టలపల్లిలో సోమవారం ఎంపీడీవో ఆంజనేయులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రభుత్వ సూచనలు మేరకు నిర్మించుకుని ఆర్థిక సహాయాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితోపాటు గ్రామస్తులు ఉన్నారు.

అట్టహాసంగా బండ్ల ఊరేగింపు

తాడూరు, ఏప్రిల్ 14: మండలంలోని గోవిందాయపల్లిలో కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు నాలుగురోజులుగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నాల్గవ రోజు సోమవారం స్వామివారికి తెల్లవారుజామున అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం ఆలయం చుట్టూ ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లతో ప్రదక్షిణలు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

కేసు నమోదు

బల్మూరు, ఏప్రిల్ 14 : చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నట్లు ఎస్సై రమాదేవి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని జినుకుంట గ్రామానికి చెందిన ధనుంజయ చేపల వేటకు వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుడి భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాద భరితంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రమాదభరితంగా ట్రాన్స్‌ఫార్మర్

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 14: మండల కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో ప్రమాద భరితంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. గ్రామ ప్రజల తోపాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో సమస్య ఉందని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లిన సమస్యను పరిష్కరించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, మండల అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సంత బజారు ఆవరణ ఎప్పుడు రద్దీగా ఉంటుంది. బీటీ రోడ్డుపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే రాత్రి సమయాల్లో వాహనదారులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ స్తంభానికి తగిలి ప్రమాదాల భారిన పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడి ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడి నుంచి తొలగించి సురక్షత ప్రదేశంలో ఏర్పాటు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలి

సంతబజార్‌లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బీటీ రోడ్డుపై ఉండటంతో పాటు, తక్కువ ఎత్తులో ఉండటంతో వాహనదారులు, సంతకు వచ్చే ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన లాభం లేకుండా ఉన్నది. వెంటనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తొలగించాలి.

– చంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్

చర్యలు తీసుకుంటాం

మండలంలోని సంత బజారులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చింది. వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌